# "మనుషులంతా ఒక్కటి కాదు" కవిత

మనుషులంతా ఒక్కటన్నదెవరు?
పుట్టగానే కలిమి లేములు
కమ్ముకుంటాయి
పెరుగుతున్నకొద్దీ
రంగుల తేడాలు
కుల మత బేధాలూ
ఉండనే ఉన్నాయి
బుర్రున్న వాడని
అవివేకనీ
గెలిచిన వీరుడని
ఓడిన బలహీనుడనీ
మనదేశం వాడని
పరాయి దేశపు శత్రువనీ
ఒక్కటనేమిటి?
మనిషికి మనిషికీ మధ్య
కనిపించని గోడలెన్నో
కలగూరగంప సమాజంలో
భిన్నత్వపు ఏకత్వమెలా సాధ్యం?
వసుదైక కుటుంబమన్నది ఓ శుష్కవాదం
అది మాత్రం నిజం!నిజం!!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**
**ప్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**
**సికింద్రాబాద్**
**500 094**
సెల్: **9393981918**